
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 23 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 10



## అలరించిన భస్మాభిషేకం

గణపతి నామ స్మరణతో మారుమ్రోగిన దేవాలయం

ఘనంగా సంకట చతుర్థి పూజలు

2 లో






# మళ్లీ దరఖాస్తు చేయాలా!

- రేషన్ కార్డు కోసం మరోసారి దరఖాస్తుల ఆహ్వానం
- ప్రజాపాలన దరఖాస్తులు ఓకే చేస్తారా
- కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తామంటున్న ప్రభుత్వం
- కొత్త రేషన్ కార్డులకు అక్టోబర్ 2 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్న ప్రభుత్వం
- విధి విధానాలు విడుదలైతేనే స్పష్టత

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 22: కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దమవుతోంది. జిల్లాలో ఇప్పటికే పలు దఫాలుగా దరఖాస్తులు అహ్వానించింది. అవి పెండింగ్‌లో ఉండగానే అక్టోబర్ 2 నుంచి మళ్లీ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే మళ్లీ దరఖాస్తు చేయాలా ప్రజాపాలన దరఖాస్తులు ఓకే చేస్తారా అనే దానిపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అయితే మిగతా 2లో..



---


## బిజెపి వైపు.. తెలంగాణ ప్రజల చూపు...

సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలపాలి

కేంద్ర మత్స్య పశుసంవర్ధక పాడి పరిశ్రమ మైనార్టీ వ్యవహారాల సహాయ మంత్రి జార్జి కొరియన్ పిలుపు



5 లో




2 లో


## వంట గ్యాస్ లబ్దిదారులకు మంత్రి సంతకంతో లేఖలు

## గుప్త నిధుల కోసం రామప్పలో శిల్పాలు ధ్వంసం

దేవాలయం పై కప్పు పగలగొట్టి లోపలికి చొరబడిన దుండగులు

ఆలయం లోపల శివలింగం ను పెకిలించిన వైనం

రామప్ప దేవాలయం ఉప ఆలయాలకు కరువైన రక్షణ



2 లో



# అలరించిన భస్మాభిషేకం

## గణపతి నామ స్మరణతో మారుమ్రోగిన దేవాలయం

## ఘనంగా సంకట చతుర్థి పూజలు

కాజీపేట, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేటలో కొలువై ఉన్న శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయంలో సంకట హర చతుర్థి సందర్భంగా 101 కిలోల విభూతితో బస్మాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులచే సేకరించబడిన విభూతితో స్వామి వారికి అభిషేకం చేశారు. చంటి పిల్లలకు ఆరోగ్యంగా ఉండాలని సంకల్పం చేసి ఈ పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు. అనంతరం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ భయానికి నిద్రపోక ఏడుస్తూ ఉండే చంటి పిల్లలకు ఈ విభూది దారణ చేస్తే మంచిదన్నారు. అభిషేకం అద్యాంతం భక్తులు గణపతి నామ స్మరణతో చేస్తూ తన్మయత్వాన్ని చెందారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర్ల శర్మ, పరిపాలన నిర్వాహకులు సాయి కృష్ణ శర్మ , దేవాలయ మేనేజర్ లక్కరవి, దుర్గం సుధీర్, అరుణ్ రెడ్డి, వి.శ్రీనివాస్, పి.ఆర్.ఓ మనిదీప్, పవన్, సాత్విక్, మహేష్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని సన్మానించిన పరకాల బీజేపీ నాయకులు



పరకాల సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌భూపాలపల్లి జిల్లాలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని తిరిగిపరకాల మీదుగా హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో ఆదివారం పరకాల పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీజేపీ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బండి సంజయ్ కుమార్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్రం రామన్న, భాస్కరాచారి , సూర్యదేవర సదానందం, ఆకుల రాంబాబు, మిడిదిడ్డి నరేష్, జనార్ధన్, ఆకుల శ్రీధర్, పాలకుర్తి ప్రతాప్, ముత్యాల దేవందర్, దామ సతీష్,రఘుపతి,సిద్ధు,నరేష్ తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మళ్లీ దరఖాస్తు చేయాలా!

మొదటి పేజీ తరువాయి..


స్మార్ట్ కార్డు తరహాలో రేషన్ కార్డులు ఇవ్వాలని ఇప్పటికే మంత్రి వర్గం నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా అక్టోబర్ 02 గాంధీ జయంతి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుల కు దరఖాస్తులు స్వీకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఏళ్ల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురు చూసే వారిలో ఆశలు చి గురించాయి. అయితే గతంలో ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా రేషన్ కార్డుల కు స్వీకరించిన కార్యక్రమం సందర్భంగా రేషన్ కార్డులకు స్వీకరించిన దరఖాస్తుల ను పరిగణలోకి తీసుకుంటారా లేదా అన్న విషయంపై స్పష్టత ఇవ్వలేదు. అంతేకాకుండా కొత్తగా దరఖాస్తు చేసుకునే వారిలో అర్హులకు ఇచ్చే వాటితో పాటు ఇప్పటికే కార్డులున్న లబ్దిదారులకు కూడా స్మార్ట్ కార్డులు ఇస్తారా అనే దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి.

# గుప్త నిధుల కోసం రామప్పలో శిల్పాలు ధ్వంసం



వెంకటాపూర్(రామప్ప) సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: రెండు తెలుగు రాష్ట్రాలలోనే ఏకైక యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పరిధిలోని ఉప ఆలయమైన గొల్లాల గుడి గుప్తనిధుల కోసం గుర్తు తెలియని దుండగుల చేతిలో ధ్వంసం అయింది. వివరాల్లోకి వెళ్తే ఆదివారం మధ్యాహ్నం పురావస్తు శాఖ సిబ్బంది గొల్లాల గుడి దేవాలయం శుభ్రం చేయడానికి వెళ్లగా దేవాలయం పైకప్పు తీసి కిందపడేసి నిచ్చెన ద్వారా దుండగులు లోపలికి దూరినట్లు తెలుస్తోంది. దేవాలయం లోపల శివలింగంతో పాటు శిల్పాలను దుండగులు పడగొట్టినారు గుర్తు తెలియని దుండగులు దేవాలయం లోపల పువ్వు ఆకారంలో ఉన్న శిల్పాన్ని పగలగొట్టి పక్కకు పడేశారు దాని కింద గుప్తనిధులు ఉన్నాయని అనుమానంతో పగలగొట్టినట్లు తెలుస్తుంది. కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న గొల్లాల గుడి శిథిలావస్థలో ఉండగా కేంద్ర ప్రభుత్వ నిధులతో రెండు సంవత్సరాల క్రితం దేవాలయంలోని శిల్పాలతో పాటు శివలింగం పునరుద్ధరణ చేశారు దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి గేటుకు తాళం వేసి ఉంచుతున్నారు ఆలయం ధూప దీప నైవేద్యం లేనప్పటికీ ఆలయం చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించి వచ్చే భక్తులు దర్శించుకునేలా ఏర్పాటు చేశారు కానీ దేవాలయం భక్తుల దర్శనానికి పురవస్తు శాఖ వారు అనుమతించడం లేదు. పురావస్తు శాఖ అధికారులు దేవాలయం కు రక్షణ కల్పించడంలో విఫలమైనట్లు విమర్శలు వస్తున్నాయి యునెస్కో గుర్తింపు పొంది రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశవ్యాప్తంగా పేరొందిన ప్రముఖ శైవ క్షేత్రంగా రామప్ప దేవాలయం విరాజిల్లుతుంది. దాన్ని కాపాడుకుంటూ రక్షించుకో వాల్సిన బాధ్యత పురావస్తు శాఖ అధికారులకు ఉన్నదని పలువురు భక్తులు కోరుతున్నారు. దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. విషయంపై స్థానిక ఎస్సై జక్కుల సతీష్ సంప్రదించగా పురావస్తు శాఖ సిబ్బంది ఆదివారం సాయంత్రం వచ్చి దరఖాస్తు ఇచ్చారని దర్యాప్తు చేసి దుండగులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

## వంట గ్యాస్ లబ్దిదారులకు మంత్రి సంతకంతో లేఖలు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 22, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభయ హస్తం ఆరు గ్యారంటీల్లో భాగంగా మహా లక్ష్మీ పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంతకంతో లేఖలు అందుతున్నాయి. ఆర్వోలు, ఎల్పీజీ ఏజెన్సీ, డీలర్ల ఎంపిక పత్రాలు లబ్దిదారులకు అందచేస్తున్నారు. ఇప్పటికే మహాలక్ష్మీ పథకం ప్రారంభమై మూడు నెలలు దాటింది. ఎంపికైన లబ్దిదారులకు మీకు ఎన్ని సిలం డర్లు కేటాయించింది , రూ. 500 మినహా యించి మిగితా సొమ్ము నగదు రూపంలో బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది.

### మంత్రి సంతకంతో లేఖ...

తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500లకే ఎల్పిజి సిలిండరును అందిం చాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని, ఈ పథకం లక్ష్యం మహిళా సాధికారిత, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థి క భారం తగ్గించడం వారికి కాలుష్య రహిత వంట మాధ్యమాన్ని అందించడం ఈ పథకం మిమ్ముల్ని లబ్దిదారులుగా ఎంపిక చేయడం జరిగింది. మీ కుటుంబానికి గత మూడు సంవత్సరాల సగటు వినియోగం ఆధారంగా ఎల్పీజీ సిలిండర్లు పరిమితం చేయబడినాయని సబ్సీడి వ్యత్యాసం మొత్తం నగదు డిబీటి ఆధారిత ఆన్లైన్ బదిలీ ద్వారా మీ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయబడుతోందని ఈ విషయానికి సంబంధించి సిలిండర్ అందిన తరువాత సబ్సిడి నగదు మీ బ్యాంకు ఖాతాలో 4 రోజులలో జమ జరగడంలో ఏదైనా జాప్యం జరిగితే 1967, 180042500333 ఫోన్ నెంబర్ల ను సంప్రదించాలని మంత్రి సంతకం చేసిన లేఖ లో పేర్కొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా.... నూతన గ్రామపంచాయతీ కార్యాలయం....?




మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య ): మందుబాబులకు అడ్డాగా మొగుళ్ళ పల్లి నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మారిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో మంచినీళ్ళ బండలు అని పిలిచే ప్రభుత్వ స్థలంలో 20 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణం చేపట్టి 8 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎందుకు ప్రారంభానికి నోచుకోవడం లేదనే ప్రశ్న ప్రజలు లేవనెత్తుతున్నారు. అన్ని హంగులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభానికి నోచుకోకపోవడంతో గ్రామపంచాయతీ కార్యకలాపాలు పాత జీపి వద్ద నుంచే కొనసాగిస్తున్నారు. జీపి పక్కనే రైతు వేదిక కార్యాలయం ఉండటం , నిత్యం ఎంతోమంది ప్రజలు అవసరం మేరకు వస్తూ పోతుంటారు. నూతన జీపి కార్యాలయం పచ్చని పొలాల మధ్య ఉండడంతో సాయంత్రం వేళల్లో మందుబాబులకు మంచి సేద తీరే ప్రాంతంగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కార్యాలయం ముందు పలికిపోయిన బీర్లు, మందు బాటిల్లు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రారంభించక పోతే మందుబాబులకు రెస్టారెంట్ ప్రాంతంగా మారే పరిస్థితి నెలకొందని ప్రజలు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభమయ్యేలా చూసి కార్యక్రమాలన్నీ నూతన జీపి లోనే కొనసాగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## మృతుడి కుటుంబానికి చల్లా పరామర్శ



గీసుగొండ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) మండలం లోని మాచ్చాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సంగినేని భిక్షపతి కొద్దిరోజుల క్రితం మృతిచెందారు.విషయం తెలిసిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఉదయం బిషపతి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,మాజీ సర్పంచులు జయపాల్ రెడ్డి, నాగేశ్వర్ రావ్ ,మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# 44 ఏళ్ల అపూర్వ ఆత్మీయ కలయిక



## ఉల్లాసంగా జరుపుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

శాయంపేట, సెప్టెంబర్ 22, ( సూర్య న్యూస్) : 44 ఏళ్ల క్రితం పాఠాలు చదివి, చదువు ముగించుకొని వెళ్లిపోయిన మిత్రులంతా 44 ఏళ్ల తర్వాత ఆది వారం ఒకే వేదికగా కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1979 – 80 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా ఆదివారం శాయంపేటలోని ఎస్ వి కే కె ఫంక్షన్ హాలులో ఒకే వేదికగా కలుసుకున్నారు. ముందుగా తమతో పాటు చదువుకొని అమరులైన తోటి మిత్రులు, ఉపాధ్యాయుల కు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు.

తమకు విద్యాబుద్ధులు బోధించిన గురువులు వేముల ప్రతాపరెడ్డి, బైరి యాదగిరి, సాయన్న, శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి లను పూలమాలలు, శాలువా, మెమొంటో, బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కన్వీనర్ కే. రవికుమార్, అంకేశ్వరపు సాంబయ్య, వేముల అశోక్ రెడ్డి, పున్నం వీరారెడ్డి, కుసుమ రాజేంద్రప్రసాద్, కందగట్ల రాజేందర్, కుసుమ అశోక్, పసునూటి రమేష్, పైడిమల్ల కోటి, భాస్కర్, సామల రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య ): కన్నాయిగూడెం మండలం గుర్రేవుల గ్రామంకు చెందిన శ్రీరాముల మనిష్ కుమార్ ట/ా వెంకన్న గత నెల రోజుల క్రితం చేయి విరగి కట్టు కట్టించారు కానీ అది ఇన్ఫెక్షన్ అయింది.మళ్ళీ ఆపరేషన్ చెయ్యాలి అని డాక్టర్స్ చెప్పడం జరిగింది . వరంగల్ బాలాజీ హాస్పిటల్ అడ్మిన్ అయ్యారు ఖర్చు 60వేల రూపాయలు అవుతాయి అని డాక్టర్స్ చెప్పారు. అంత ఖర్చు పెట్టుకునే స్తొమత లేదు. కావున దయచేసి పెద్ద మనసుతో అలోచించి సహాయం చేసి తన కుమారుని ఆపరేషన్ కు సహాయం చెయ్యగలరని తండ్రి వెంకన్న వేడుకొగా ముప్పనపల్లి సహాయ నిధి దాతల సహాయంతో ఆదివారం రోజున వాళ్ళ ఇంటికి వెళ్లి మనీష్ కుమార్ ను పరామర్శించి 7వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు విజయ్,రాజు,ప్రవీణ్,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిన కుటుంబానికి సామాగ్రి అందజేత



మంగపేట, సెప్టెంబర్ 22, సూర్య(మేజర్ న్యూస్):గత నెల షాట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన రెబ్బల రాములు కుటుంబానికి తిమ్మంపేట కళావతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చిలుకమర్రి కళావతి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, బెడ్ షీట్స్, చీరెలు, దోమ తెరలు తదితర వస్తువులు అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో చెట్టుపల్లి శివ కుమార్, ఆనంతుల రవి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక మాధ్యమంతో ఉపాధ్యాయుడి కుటుంబానికి సేకరించిన ఆర్థిక సహాయం

ఇనుగుర్తి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో మురళీ మోహన్ అనే ఓ ప్రైవేటు ఉపాధ్యాయుడు మరణించిన విషయం తెలిసిందే.అయితే అదే గ్రామానికి చెందిన కూటి కంటి మధు అనే వ్యక్తి ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చాడు.అంతటితో ఆగక తాను ఒక్కడు చేసిన ఆర్థిక సహాయం చిన్నదవుతుందని భావించి ఇంకా పెద్ద మొత్తంలో అందరి నుండి ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సాయం కోసం ప్రతి ఊరూరికి,ఇంటింటికి తిరగనక్కర్లేదు అని గొప్పగా ఆలోచన చేసి,సామాజిక బాధ్యత వహించి మురళీ మోహన్ కుటుంబానికి తమ వంతు ఆర్థికం గా సహాయం చేయాలని వాట్సాప్ గ్రూపులలో సందేశాలు పంపించాడు.ఈ సందేశాలకు స్పందించిన కొందరు ఫోన్ పే,గూగుల్ పే ద్వారా లావాదేవీలు చేయడం మొదలుపెట్టారు. గ్రామస్తుల నుండి,ఉద్యోగస్తుల నుండి మరియు ప్రజా ప్రతినిధుల నుండి మంచి స్పందన రావడంతో ప్రతి ఒక్కరూ చేసిన లావాదేవీల వివరాలను తన వాట్సాప్ స్టేటస్ గా పెట్టుకొని మరి కొంతమంది నుండి ఆర్థిక సహాయం అందేలా గొప్ప ఆలోచన చేసి కేవలం రెండు రోజుల్లోనే రూ. 51,000/- లను సేకరించి మొత్తం నగదును ఉపాధ్యాయుడి కూతురైన వేననగండ్ల అక్షయ పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్సుడు డిపాజిట్ చేసి సహాయం చేసిన వారందరూ డిపాజిట్ బాండ్ ను అక్షయకు అందించారు.ఇంతటి సహాయానికి కృషిచేసిన కూటి కంటి మధును గ్రామస్తులు అభినందించారు.

## ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సంపత్



శాయంపేట, సెప్టెంబర్ 22, ( సూర్య న్యూస్) : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన కర్రు సంపత్ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఆ సంఘం మాజీ అధ్యక్షుడు గౌరీశెట్టి సత్యనారాయణ తెలిపారు. హనుమకొండలోని ఏకశిలా పార్కులో జిల్లా పరిధిలోని 14 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా రాచర్ల సారంగపాణి, కార్యదర్శిగా పెరుమాళ్ళ ఆగస్టాన్, కోశాధికారిగా కడవెండి రమేష్, ఉపాధ్యక్షుడిగా మియాపురం శివుడు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఆర్.ఎం.పి, పి.ఎం.పి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున సంపత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపికైన కలాస మిశ్రతి, జన్ను ఇందు



మొగుళ్ళ పల్లి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ ( సూర్య ): మొగుళ్ళ పెల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్లపల్లి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయి 10వ జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బొమ్మ సందీప్ తెలిపారు. మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న కలాస మిశ్రతి, జన్ను ఇందు పదవ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపిక అయ్యారని ఈ క్రీడలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 21, 22, 23 తేదీలలో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ బొమ్మ సందీప్ తెలియజేశారు..పాఠశాలలోని విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించడం అభినందనీయమని, ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడానికి శాయ శక్తుల కృషి చేయాలని తెలియజేశారు.అనంతరం ఎంపికైన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కరుణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నర్సింహ స్వామి,సంపత్ కుమార్,వీరయ్య,ఉమారాణి, గ్లోరీ రాణి,కె రవీందర్,ఎన్ రవీందర్,శోభారాణి శకుంతల,కవిత, వసంత ,మధు,ఫిజికల్ డైరెక్టర్ సందీప్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా పట్టాభి రామాలయంలో సుదర్శన మహాయాగం

**విశ్వక్సేన పూజ, నవ కలశ స్థాపన**

**పుణ్యాహవాచనం సుదర్శన అభిషేకం**

**శాస్త్రోక్తంగా క్రతువులు నిర్వహించిన వేద పండితులు**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ఐ రేఖ అశోక్**

**భారీగా తరలివచ్చిన భక్తులు**



గణపురం సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం సుదర్శన మహాయాగం నేత్రపర్వంగా నిర్వహించారు. వేద పండితులు మొదటవిశ్వక్సేన పూజ, నవ కలశ స్థాపన పుణ్యాహవాచనం సుదర్శన అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు గోవర్ధన దుర్వాస చార్యులు, వేద పండితులు, గోవర్ధన వేణుగోపాలచార్యులు, గోవర్ధన శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా హైదరాబాద్ కు చెందిన పరాంకుశం శేషాచార్యులు, కృష్ణమాచార్యులు, పరాశరం వెంకట రత్నమాచార్యుల ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం మొత్తం 11 ఆలయాల్లో సుదర్శన మహాయోహోమం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 10వ ఆలయంగా పట్టాభి రామాలయంలో సుదర్శన మహాయాగం కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ హోమ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు సముద్రాల సంపత్ కుమార్ ఆచార్యులు, నారాయణ చార్యులు, శ్రవణ్ కుమార్ శర్మ, ప్రసాదాచార్యులు, అరుణ్ కుమార్, ఆచార్యులు, హరికృష్ణ ఆచార్యులు, లోకేష్ చార్యులు , విక్రమాచార్యులు, మామిడాల సింహాచారి, ప్రణీత చారి, నంద గోపాలచార్యులు, కోటగుళ్ళు అర్చకులు జూలపల్లి నాగరాజు లు పాల్గొన్నారు.







## మోదీ నాయకత్వంలో దేశం పురోగతి

**16వ డివిజన్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు**



గీసుగొండ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బీజేపీనే అని రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు.ఆదివారం 16వ డివిజన్ లో 169 వ భూత్ లో ఇంటింటికీ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ రాంబాబు మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం పురోగతి సాధిస్తుందన్నారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి అధికారమే లక్ష్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీలో ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు.వికాసిత్ భారత్ లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టడం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, అతిపెద్ద కార్యకర్తల సమూహంగల భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని పేర్కొన్నారు.వరంగల్ జిల్లా లోని ప్రజలు అధిక సంఖ్యలో బీజేపీ సభ్యత్వంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిచారు. ఈ కార్యక్రమంకెలో బీజేపీ నాయకులు జాలిగాపు రాంప్రసాద్, గోదాసి నాగేష్ , గట్టికోప్పుల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక బహిరంగ సభకు సన్నాహక సమావేశం

కాజీపేట సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట మెయిన్ రోడ్డులో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం (శివాలయం) వెనకాల ఉన్న మినీ హాల్ ల్లో తేజో మైయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మార్యాల కృష్ణ మరియు బండి విజయ్ కుమార్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా వచ్చే నెల అక్టోబర్ 20వ తేదీన హనుమకొండలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, రిటైర్డ్ డీఎస్పీ దామర నరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, కానీ కులాల ప్రాతిపదికన పూర్తిగా పరిశీలన జరిపిన తర్వాతే తుది తీర్పు ఇవ్వాలని వారు అభిప్రాయపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక వర్గం వైపే మొగ్గు చూపుతున్న తీరు బాధాకరమని, ఇది మాలల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని పేర్కొన్నారు. ఈ తీర్పు అన్యాయంగా ఉందని, మాలల వర్గీకరణకు హాని కలిగించే విధంగా తీర్పు ఉన్నందున దీనిపై మళ్లీ పున:పరిశీలన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మాలల అనేక సమస్యలను సరిదిద్దేందుకు ఎస్సీ వర్గీకరణపై చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీని ప్రభావం కేవలం కులవ్యవస్థపైనే కాకుండా సమాజంలోని సామాజిక న్యాయం మరియు సమానత్వంపై ఉంటుందని వారు అన్నారు. ఈ సమస్యలు పరిష్కారం పొందాలంటే ప్రజలు ఒకతాటిపైకి రావాలని, విభజనకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు హనుమకొండలో అక్టోబర్ 20న జరిగే సభకు పెద్దఎత్తున ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సభ ద్వారా మాలల సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి సవివరంగా తెలియజేయాలని, ప్రజల ఆవేదనను బలంగా వినిపించాలని సంకల్పించారు. ఈ సన్నాహక సమావేశంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ్ర నర్సింగరావు, సాధు కుమార స్వామి, బి.గిరిబాబు, గూటం కోటి, నక్క సుదర్శన్, సిహెచ్ కొమ్మాలు, ఈసారపు సత్యనారాయణ, గూడెపు కుమార్ స్వామి, జంగం బాబురావు, పప్పుల గోవర్ధన్, బొట్టు రాజు, అంకేశ్వరపు రామచందర్, దాసరి రాజేశ్వరరావు, అల్వాల అనిల్ కుమార్, తండమల్ల వేణు, కొత్త రవి, మైలారపు శంకర్, జానపట్ల యాదగిరి, బరబరి నర్సింగరావు, బండారి రాజేందర్, బాదాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి వైపు.. తెలంగాణ ప్రజలు చూపు

## సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలపాలి
## కేంద్ర మత్స్య పశుసంవర్ధక పాడి పరిశ్రమ మైనార్టీ వ్యవహారాల సహాయ మంత్రి జార్జి కొరియన్ పిలుపు

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్): టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనలో విసిగి వేసారి పోయిన తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని కేంద్రం మత్స్యకార పశుసంవర్ధక పాడి పరిశ్రమ మైనార్టీ వ్యవహారం శాఖ సహాయ మంత్రి జార్జి కొరియన్ అన్నారు. ఆదివారం భారతీయ జనతాపార్టీ ములుగు జిల్లా సభ్యత్వ నమోదు సమావేశం ములుగు, జయశంకర్ (భూపాలపల్లి) ఉమ్మడి జిల్లాల సమావేశం స్థానిక ఫంక్షన్ హాల్ ఇంచెర్ల లోజరిగిన సమావేశానికి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, భూపాలపల్లి అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మత్స్యకార, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మైనార్టీ





వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ హాజరు అయి సభ్యత్వ నమోదును బూత్ స్థాయిలో తీసుకెల్లి వేగవంతం చేసి సభ్యత్వాల నమోదు సేకరించాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ఒక వేడుక లాగా ప్రతి ఇంటికి వెల్లి సభ్యత్వాలు సేకరించాలని కోరారు. ప్రతి బూత్ లో కనీసం 200 సభ్యత్వాలు విధిగా సేకరించి ములుగు, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో నెంబర్ 1 స్థానంలో వుండాలని ప్రతి నాయకుడు తమ బూత్ లో సభ్యత్వం సేకరించాలని, నరేంద్రమోడీ ఫథకాలు జన్ ధన్ యోజన, పిఎమ్ కిసాన్, అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ మోడీ కుటుంబ సభ్యులుగా చేరాలని ఇంటింటా సభ్యత్వం చేయాలి అని అన్నారు. తెలంగాణ ప్రజలు బిజేపి వైపు చూస్తున్నారని ఈ తరుణంలో రాబోవు స్థానిక ఎన్నికలు, తెలంగాణలో అధికార దిశగా ముందుకు పోవడానికి సభ్యత్వ నమోదు ఇది మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు రాష్ట్ర సహ ప్రముఖ్ మాజీ శాసనసభ్యులు ధర్మారావు, జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, అజ్మీరా సీతారాం నాయక్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఆరూరి రమేశ్, మాజీ ఎమ్మెల్యే గోలి మధుసూదన్ రాజు, జిల్లా సభ్యత్వ ప్రభారి, రాజవర్ధన్ రెడ్డి , చింతలపూడి భాస్కర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ మండల లవణ్ జన్నుమొగిలి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రదాన కార్యదర్శి కొత్త సురేందర్, ప్రధాన కార్యదర్శిలు శ్రీలమంతుల రవింద్రాచారి,భర్తాపురంనరేశ్, నియోజకవర్గ కన్వీనర్ జాడి వెంకట్, ఉపాధ్యక్షులు రవిందర్ రెడ్డి, జినుకల కృష్ణాకర్ రావు, కార్యదర్శిలు సుధాకర్ రెడ్డి, రుద్రారపు సురేశ్, గంగిశెట్టి రాజ్ కుమార్, సూర్యదేవర విశ్వనాథ్, నామవరపు విజయలక్ష్మి, గండెపల్లి సత్యం, గాదం కుమార్, పైడాకుల మల్లేశ్, మార్క సతీష్, గాడిచెర్ల రాజశేఖర్, మురళి, వెంకన్న, సదానందం మహేందర్, మండల సభ్యత్వ ప్రముఖ్ లు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓ లు తప్పకుండా హజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

## ఫాతిమా నగర్ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన కేంద్ర మంత్రి జార్జ్ కురియన్

కాజీపేట, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: బిజెపి సంస్థాగత పర్యటనలో భాగంగా హనుమకొండ జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, ఫిషరీస్, మరియు మైనారిటీ వ్యవహారాల సహాయ మంత్రి జార్జ్ కురియన్ ఆదివారం ఉదయం కాజీపేట ఫాతిమా నగర్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. భారతీయ రోమన్ కాథలిక్ పీఠాధిపతి, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల , చర్చ్ ఫాదర్ కాసు మార్రెడ్డి, కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. చర్చ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దయాసాగర్, సెక్రటరీ టామీ , కౌన్సిల్ సభ్యులు కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ ను ప్రత్యేకంగా సన్మానించారు. కేంద్ర మంత్రి వెంట ₹బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బిజెపి జిల్లా నాయకులు డి.అమర్నాథ్ రెడ్డి, కందగట్ల సత్యనారయణ, తోపుచేర్ల మధుసుధన్ రావు, గాదె రాంబాబు, మామిడాల నరేందర్, బండి భాస్కర్, బత్తుల వినయ్, జన్ను మధు, చర్చ్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# సమస్యాత్మకంగా మారిన కంకర రోడ్డు

**తీవ్ర ఇబ్బంది పడుతున్న పాద చారులు, ద్విచక్రవాహన దారులు**

**నిత్యం ఎవరో ఒకరు కింద పడడం గాయాల పాలవడం**

**పట్టించుకోని అధికారులు**

**మాకు సిసి రోడ్డు వేయండి అంటూ వేడుకుంటున్న కాలనీవాసులు**

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గల మసీదు వాడ,హమాలివాడ కు వెళ్లే దారి అధ్వానంగా తయారయింది. గతంలో నిర్మించిన ఎన్ హెచ్ సైడ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా కాలనీ లోకి వెళ్ళు ప్రధాన దారికి అడ్డంగా తవ్వకాలు చేసి సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేశారు. అనంతరం కాలనీ వాసులకు రాకపోకలు ఇబ్బందికరంగా మొదలయ్యాయి.హైవే రోడ్డు తో పోలిస్తే కాలనీ రోడ్డు దాదాపు 15 అడుగుల క్రిందకు ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది



కలుగుతుంది గత పాలకులకు సమస్య తెలుపగా వారు తాత్కాలికంగా కంకర వేయించి చేతులు దులుపుకున్నారు. ఇప్పటివరకు ఆ కంకర రోడ్డుపై ఎలాంటి సిసి రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు, ఫోర్ వీలర్ వాహనాలకు, తీవ్ర ఇబ్బందిగా మారింది. తరచు ఏదో ఒక సమయంలో ఎవరో ఒకరు ఆ కంకర రోడ్డుపై జారి



పడడంతో చాలామందికి తీవ్ర గాయాలపాలై మరికొందరికి కాళ్లు ఫ్యాక్చర్ అవడం జరిగింది. ఈ కంకర రోడ్డు కాలనీ వాసులకు ప్రధాన దారి అవడంతో నడవడానికి జారుడుబండల తయారై కాలనీ వాసులకు తలనొప్పిగా మారింది. కాలనీలో రావాలన్న పోవాలన్న హైవే రోడ్డుకి ఆనుకొని ఉండడంతో నిత్యం వందలాది పాద చారులు, ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్లు రాకపోకలు చేస్తూ ఉంటాయి. ఇది ఇలా ఉండగా మరోవైపు దానికి తోడు భూపాలపల్లి వెళ్లే మార్గం ఉండడంతో బస్సులు అక్కడే ఆగుతూ



ఉంటాయి. బస్సు ప్రయాణం చేసేవారు మూత్ర విసర్జన ఇదే దారిలో చేస్తూ ఉండడంతో వచ్చే పోయే వారికి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. పక్కనే ఉన్న ఇంటి యజమానులకు ఈ సమస్య రోగాలు తెచ్చిపెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే ఇరుకు రోడ్డు దానికి తోడు కాలనీలో ప్రవేశించే స్థలంలో పక్కన నిరుపయోగంగా గేట్ వాలు కొరకు తవ్విన పెద్ద గుంత ఉండడంతో ఫోర్ వీలర్ వాహనాలు దాటాలంటే కత్తి మీద సాముల మారింది.నిత్యం ఎంతోమంది నాయకులు , అధికారులు ఆ కాలనీకి వస్తు పోతూ ఉంటారు. కానీ ఈ సమస్యపై స్పందించే నాయకుడే కరువాయాడని చెప్పుకోవచ్చుని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపయోగంగా ఉన్న గేట్ వాల్ గుంతను పూడ్చి కాలనీవాసులకు సిసి రోడ్డు వేయించి ఆ స్థలంలో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేసి వచ్చిపోయే వారికీ సులువుగా ఉండే విధంగా చేయగలరని అధికారులతో నాయకులతో కాలనీవాసులు వేడుకుంటున్నారు.



## ఆర్థికసాయం అందజేత

గీసుగొండ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన నాంపల్లి ఉపేంద్ర శనివారం అనారోగ్యం తో మృతిచెందారు. అంత్యక్రియల సహాయార్థమై గీసుగొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ పంపిన ఐదు వేల రూపాయల ఆర్థికసహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు రడం భరత్ అందచేశారు.అలాగే కాంగ్రెస్ మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్ బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థికసాయం చేశారు.

**మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను పరామర్శించిన చల్లా**



పరకాల ,సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవ్లా నాయక్ శనివారం మృతి చెందారు . వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామ శివారులోని బాలాజీ నగర్ తండాలో కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఇంటివద్దే తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కేవ్లా నాయక్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా వెంట పరామర్శించిన వారిలో వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, దొనికెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలో... మరో తొమ్మిది సేవలు..

**ఇప్పటివరకు 36 డిపార్ట్మెంట్ నుంచి 400 సర్వీసులు**

**ఈ సేవ జిల్లా మేనేజర్ పిన్నింటి శ్రీకాంత్**

మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ ఐడికార్డు,కులం,ఆదాయం,నివాసం, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇలా ఏ సర్టిఫికెట్ కావాలన్నా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకం ప్రారంభించిన.. మీసేవ కేంద్రానికి వెళ్లాల్సిందే. సమాజంలో మీ సేవ కేంద్రాలు ప్రజల జీవితంలో ఒక భాగంగా మారాయి. ఇదే తరుణంలో మీసేవ కేంద్రాల ద్వారా మరో 9 సర్వీసులను ప్రజలకు అందుబాటులో తీసుకొస్తుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం మీసేవ సెంటర్లు ఉన్నాయని భూపాలపల్లి జిల్లా మీ సేవ కోర్డినేటర్ పి న్నిటి శ్రీకాంత్ తెలిపారు.

**13 ఏళ్లుగా సేవలు........!**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వీసులను ప్రజలకు వేగంగా, సులభంగా అందించే లక్ష్యంతో మీసేవ కేంద్రాలను మీసేవ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది .ఈ మీసేవ కేంద్రాలను 2011లో ఏర్పాటు చేయగా 13 ఏళ్లుగా మీసేవ సెంటర్లు ప్రభుత్వ సర్వీసులను ప్రజలకు అందిస్తుంది. ప్రస్తుతం మీ సేవల ద్వారా 36 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 400 సర్వీస్ లనుప్రజలకు అందిస్తున్నారు. రోడ్డు రవాణా శాఖ, పోలీస్, రిజిస్ట్రేషన్, లీ వ్యాలెట్, విద్యుత్ శాఖ, దేవదాయ శాఖ, వ్యవసాయ శాఖ, సి డి ఎం ఎ , ఇతర సర్వీసులు, మున్సిపల్, నీటిపారుదల శాఖ, విద్యాశాఖ, హార్టికల్చర్, న్యాయశాఖ, ఎక్సైజ్ శాఖ, సివిల్ సప్లై, బీసీ వెల్ఫేర్, సదరం, సోషల్ వెల్ఫేర్,వంటి సేవలను అందిస్తున్నారు. ఈ సర్వీసులే కాదు ప్రభుత్వం నుంచి



ఇంకా ఎన్ని సర్వీసులు వచ్చిన ప్రజలకు అందించేందుకు మీసేవ నిర్వాహకులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

**కొత్త సర్వీసులు ఇవే.....!**

ఇప్పటివరకు రెవెన్యూ శాఖ ద్వారా మ్యాన్యువల్ గా అందజేస్తున్న తొమ్మిది రకాల సర్వీసులను ఇకనుంచి ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా అందజేయాలని నిర్ణయించింది. ఇందులో విద్య, ఉద్యోగస్తులకు, అవసరమయ్యే సర్వీసులు ఉన్నాయి. ఇప్పటివరకు ఆదాయం నివాస ధ్రువీకరణ పత్రాలు మీసేవ ద్వారానే ఆన్లైన్ ఇస్తున్నారు. ఈ సర్టిఫికెట్లను రెండవసారి తీసుకుంటే తాసిల్దార్ కార్యాలయంలో మాన్యువల్ గా పొందాల్సి ఉంది. ఇప్పుడు మీ సేవ ద్వారా పొందేలా చర్యలు చేపడుతున్నారు. అలాగే గ్యాప్ సర్టిఫికెట్, పేరు మార్పిడి, స్థానిక నిర్ధారణ, క్రిమిలేయర్, నిన్ క్రిమిలేయర్, మార్కెట్ వాల్యూ, సర్టిఫైడ్, ఖ స్రా, సెస్రా పహాని, ఆర్ ఓ ఆర్, ఐబి రికార్డులు ఇకనుంచి ఆన్లైన్లో ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. రానున్న రోజుల్లో ఈ సేవలు మీ సేవలో అందుబాటులో రానున్నట్లు ఈ సేవ జిల్లా మేనేజర్ పిన్నింటి శ్రీకాంత్ తెలిపారు.

# చల్లా పరామర్శ

పరకాల, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ సోదరుడు రవికుమార్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆదివారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి నన్నపనేని నరేందర్ ను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి సోదరుడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, దొనికెల మల్లయ్య, జున్న రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య): రాబోయే స్థానిక ఎన్నికలో భాగంగా బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం గా పని చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ నియోజకవర్గ కన్వీనర్లు ఆకుల కుమార్, మారపాక రవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఆదివారం గణేష్ అధ్యక్షతన మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అదేశాలమేరకు,మాజీ ఎమ్మెల్యేస్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ఇంచార్జ్ తాటికొండ రాజయ్య పిలుపు మేరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు.గ్రామ గ్రామన కరుడుగట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు కావస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు.రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని రుణమాఫీ పేరుతో రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పడం ఖాయమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వాటిని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఇప్పటినుంచే గ్రామ గ్రామాన,గడప గడపకు వివరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ మాజీ మండల అధ్యక్ష్యుడు తాటికొండ సురేష్ కుమార్, మండల కోఆర్డినేటర్ అక్కిరెడ్డి ఆగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చల్ల చందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్ష్యుడు కనకం గణేష్, యూత్ నియోజకవర్గ ఇంచార్జి మారపల్లి ప్రసాద్ బాబు, యూత్ మండల అధ్యక్ష్యుడు గుండె మల్లేష్,ఒగ్గు రాజు, గుర్రం శంకర్, గుర్రం ఏసుబాబు, గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.



## రసాయనాలతో తయారైన పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఆర్గానిక్ పదార్థాలు ఎంతో మేలు

### వెస్టీజ్ యుసిడి పవన్ దీకొండ

### వేస్టీజ్ ఉత్పత్తుల విక్రయ కేంద్రం ప్రారంభం

గణపురం,సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: రసాయనలతో తయారైన ఆహార ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తద్వారా ఆరోగ్యాన్ని ఆర్గానిక్ ఉత్పత్తులు వాడి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వెస్టీజ్ యుసిడి పవన్ దీకొండ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మామిండ్ల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వెస్టీజ్ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వెస్టీజ్ ఉత్పత్తులను వాడటం వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికపరమైన లాభాలు అధికంగా ఉంటాయని తెలిపారు.ఎలాంటి ఆర్థికపరమైన పెట్టుబడులు లేకుండానే సాధారణంగా నిత్యవసరాలకు కావలసిన ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా లాభాలు పొందవచ్చని ప్రతి ఒక్కరూ వెస్టీజ్ ఉత్పత్తులను కొనుగోలు చేసి సంతృప్తిగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు అనంతరం వెస్టీజ్ ఉత్పత్తుల వినియోగం ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్రౌన్ డైరెక్టర్స్ కూచన వెంకటేష్, వెస్టిజ్ ఓనర్ దండిగ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ నాయకులు మోటపోతుల శివశంకర్ గౌడ్, దూడపాక దుర్గయ్య,భాషబోయిన కొమురయ్య ,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి

### సీపీఎం నాయకుల డిమాండ్




నర్సంపేట సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య ): రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి హామీ ఇచ్చిన ప్రకారం దాదాపు 42 లక్షల మందికి పూర్తి స్థాయిలో అప్పు మాఫీ కావాల్సి ఉండగా, ఈ రోజు వరకు సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు కావడం జరిగిందని మాఫీ పూర్తి స్థాయిలో చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం ఆదివారంపట్టణంలోని పార్టీ కార్యాలయం లో కామ్రేడ్ బుర్రి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ 2 లక్షలకు పైగా బ్యాంకుల్లో అప్పు ఉన్న రైతులకు ఈ రోజు వరకు అప్పు మాఫీ కాలేదని, రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసాను ఎకరాకు 15వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని చెప్పినప్పటికీ ఈ రోజు వరకు అమలు కావడం లేదని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ భూక్యా సమ్మయ్య,మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ కత్తి పెద్ద కట్టయ్య,మలహాళ్ రావు, కట్కూరి శ్రీనివాస రెడ్డి, పెండ్యాల సారయ్య, భసిక మొగిలి,అన్వర్, రుద్రరపు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## వర్థంతి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

గణపురం సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మంద రాజుతండ్రి మంద సాం బయ్య వర్ధంతి వేడుకలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు ఉమ్మడి కొండాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మంద అశోక్ రెడ్డి సీతారాంపూర్ గ్రామ మాజీ తాజా సర్పంచ్ రామంచ భద్రయ్య ఉమ్మడి కొండాపూర్ మాజీ సర్పంచ్ గంధం ఓధాకర్ సీతారాంపూర్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్ ఉపాధ్యక్షులు శివరాత్రి గణేష్ ఈర్ల సారయ్య తోట భద్రయ్య ,బోదాసు కొమురయ్య, దూడపాక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ముక్తార్ పాషన్న నాలుగవ వర్ధంతి సభను జయప్రదం చేయండి



కొత్త గూడ, సెప్టెంబర్,22 (మేజర్ న్యూస్ (సూర్య): సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టీ యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముక్తార్ పాషా నాలుగవ వర్ధంతి సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలో జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం రోజున సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ముష్మి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగ్ నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకులు గట్టి. సురేందర్ మాట్లాడుతూ కామ్రేడ్ ముక్తార్ పాషన్న ఆదివాసి గిరిజన పేద ప్రజల కోసం అనేక పోరాటాలను నిర్వహించి ప్రజలకు బాసటగా నిలిచారని కార్మిక ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించి హమాలి పెంకు పని సింగరేణి తదితర తదితర కార్మికుల హక్కుల కోసం బూర్జువ భూస్వామ్య పాలకవర్గాలు అనుసరిస్తున్న దోపిడీ విధానాలకు ,వ్యతిరేకం గా ఉద్యమించి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ప్రజలను కార్యోన్ముఖులుగా చేసిన చరిత్ర కామ్రేడ్ ముక్తార్ పాషన్నదని అన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పాషన్న నాలుగవ వర్ధంతి సభకు ప్రజలు అధికసంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలనివారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముష్మి ప్రాంతీయ కమిటీ సభ్యులు పసునూరి రాజమల్లు, పిట్టల దేవేందర్, జామ్లు, రామ్ సింగ్, పూర్ణ చందర్, భూక్య శంకర్, ఐలబోయిన నరేష్,రాజా, నాగేష్, రామ్ దాన్,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇస్తమాలో పాల్గొన్న చిట్యాల మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రహీం



పెద్ద వంగర సెప్టెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్: పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో మజీద్ ఏ మోమిన్ మసీదులో ఈరోజు ఏర్పాటు చేసిన ఇస్తామా లో పాల్గొనడం జరిగిందిముహమ్మద్ (ఆయన పై శాంతి,శుభాలు కలుగుగాక) ద్వారా పరిపూర్ణం చేయబడిన దీన్ (ధర్మం), దాదాపు 200 కోట్ల జనాభాతో ప్రపంచంలో క్రైస్తవం తరువాత ఇస్లాం రెండవ అతి పెద్దది ఇస్లాం అనునది సిల్మ్, సలాం అనే అరబ్బి పదం నుండి వచ్చింది దీని అర్థం శాంతి, ముస్లిం అనగా అల్లాహ్కి తన విధేయత ప్రకటించిన వ్యక్తి అని అర్థం.ఇస్లాం అనే పదానికి మూలం అరబీ భాషాపదం సలాం అంటే శాంతి, స్వచ్ఛత, అర్పణ, అణకువ , సత్ శీలత. ధార్మిక పరంగా చూస్తే ఇస్లాం అనగా భగవదేఛ్ఛకు అర్పించడం , అతడి ధర్మానికి అనుగుణంగా నడచుకోవడం. ముస్లిం అనగా భగవదేఛ్ఛకు లోబడి, స్వయాన్ని భగవంతుడికి అప్పగించేవాడు, శాంతి కాముకుడు, శాంతి స్థాపకుడు. మహమ్మద్ ప్రవక్త ప్రవచించిన మార్గాన్ని, ధర్మాన్ని అవలంబించువాడు. మానవులకులకు పరమ పవిత్రం దేవుని (అల్లాహ్) వాక్కు, ఆదేశము ఖురాన్, మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలు . అల్లాహ్ వాక్కు ఖురాను ప్రకారం ఆదమ్ ఆది పురుషుడు , ప్రథమ ప్రవక్త. ముహమ్మద్ చివరి ప్రవక్త పై శాంతి , శుభాలు కలుగు గాక ఇట్టి కార్యక్రమానికి చిట్యాల గ్రామ ముస్లిం కమిటీ సభ్యులు పెద్ద వంగర మండలం క్రింద ఉన్న గ్రామాలందరూ సుమారు 200 మంది ముస్లింలు పాల్గొన్నారు





## విశ్రాంత ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం అభినందనీయం

### సమాచార పౌర సంబంధాల శాఖ పూర్వపు సంచాలకులు బి.రాజమౌళి



హనుమకొండ సూర్య ప్రతినిధి , సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: ఉద్యో గరీత్యా సుదీర్ఘకాలం శాఖ పరమైన సేవలను అందించి విశ్రాంతి జీవితం గడుపుతున్న విశ్రాంత ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించు కోవడం అభినందనీయమని సమాచార పౌర సంబంధాల శాఖ పూర్వపు సంచాలకులు బి రాజమౌళి అన్నారు.ఆదివారం హనుమకొండ వడ్డేపల్లి జంక్షన్ సమీపంలో గల శ్రీమాత బంకేట్ హాల్ లో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బి. రాజమౌళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి రాజమౌళి మాట్లాడుతూఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విశ్రాంత ఉద్యోగులలో ఆత్మీయ అనుబంధం తో పాటు ఆత్మ స్థైర్యం పెంపొందుతుందని శాఖా పరంగా జిల్లా స్థాయిలో ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రంలో ప్రథమమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వినూత్న ధోరణిలో కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం అందరిలో ఒక నూతన ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తుంది అన్నారు. ఇలాంటి దృక్పథం ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విశ్రాంత అధికారులు సిబ్బంది తమ అనుభవాలను అభిప్రాయాలను పాలు పంచుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత అధికారులు పాకాల భాస్కర్, ముర్తుజా, వెంకటనారాయణ, మల్లయ్య, ఇమ్మానియేల్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, సారయ్య, సుధాకర్, దేవేందర్ రెడ్డి, సుదర్శన్ -వయోవృద్ధులు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరూ ఆహ్లాదకర వాతావరణంలో సామూహిక భోజనం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విశ్రాంత ఉద్యోగులకు విశ్రాంతి అధికారి పాకాల భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ కూతుర్ల దినోత్సవ శుభాకాంక్షలు

### ఆడపిల్లల పట్ల సమాజ వైఖరిలో మార్పు తీసుకురావలి



వర్ధన్నపేట.సెప్టెంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య); పురాతన కాలం నుంచి అబ్బాయి పుడితే ఒకలాగా అమ్మాయి పు డితే మరో లాగా చూసే అలవాటు మనదేశంలో ఉంది. ఇప్పటికీ కొడుకులను ఎక్కువ చేసి మాట్లాడే సాంప్రదాయం కొనసాగుతుంది. కానీ ఈ తరం ఆడపిల్లలు మేమేమి తక్కువ కాదని కొడుకులతో సమానమేనని, ఏ రంగంలోనైనా వెనకాడబోమని,ఆడపిల్లలు నిరూపిస్తున్నారు. అటు ఇటు అన్నింటా.. నువ్వే జగమంతా వెలుగులు పూస్తావు వెళ్లే దారంతా' అంటూ ఓ సినీ గేయ రచయిత స్త్రీ గొప్పతనాన్ని పాటలో వివరించారు. మహిళలు అడుగిడని రంగం లేదు.. సాధించని కొలువు లేదు. అటు జన్మనిచ్చినవారి కలలను, ఇటు తమ లక్ష్యాలను సాధించుకుంటూ వన్నెతె స్తున్నారు. ఆడపిల్లలు..నేడు కుమార్తెల దినోత్సవం సెప్టెంబర్ 22ఆదివారం నిర్వహిస్తున్నారు. భారత దేశంలో ఆడపిల్లల పట్ల సమాజ వైఖరిలో మార్పు తీసుకురావడానికి కూతుర్ల దినోత్సవన్ని మనం ఘనంగా గా నిర్వహించుకుందాం.

# తల్లిదండ్రులను ఆదుకోకపోతే స్థిరాస్తి జప్తు

### తల్లిదండ్రుల పోషణలో పిల్లలదే బాధ్యత

### సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని అమలు చేయబడును

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్): నవ మాసాలు మోసి చిన్నప్పటి నుండి వయసు వచ్చేవరకు అల్లారి ముద్దుగా పెంచి చివరికి వివాహం చేసిన అనంతరం తల్లిదండ్రులను పట్టించుకోకపోవుతున్న యువకులపైసీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని అమలుచేయబడునని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతే కాకుండా వారసత్వపు ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకుని వ్యవసాయం చేస్తున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేస్తూ కేసులు నమోదు చేయబడునని, కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కొడుకులు పట్టించుకోకపోతున్న ఈ సమయంలో ఈ చట్టాలను అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. కొద్ది రోజుల క్రితం ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన మామిడిశెట్టి చిన్న మల్లయ్యకు ఇద్దరు కుమారులు ఉండగా మల్లయ్యకు సంబంధించిన వ్యవసాయ భూమిని కొడుకుల అక్రమంగా పట్టా చేయించుకుని తల్లిదండ్రులను పట్టించుకోకపోవడంతో చిన్న మల్లయ్య మండలంలోని రెవెన్యూ అధికారులను సంప్రదించారు. ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ విజయభాస్కర్ విచారణ జరిపించగా అక్రమం చేసుకోవడం నిర్ధారణ కావడంతో టీఎస్, (పిఓటి)1977యాక్ట్ ప్రకారం తిరిగి భూమిని మల్లయ్య చెందే విధంగా నిర్ణయం తీసుకోవడంతో పాటు 2007 సీనియర్ పౌరుల పోషణ చట్టం ప్రకారం తల్లిదండ్రుల పోషణ భారం తీసుకోవాలని ఆయన కుమారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఇదే క్రమంలో వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన గొడిశాల సమ్మక్క భర్త రాజయ్య గత కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందగా ఆమెకున్న ఇద్దరు కుమారులు పట్టించుకోకపోవడంతో దీనిపై సైతం విచారణ జరిపించి ఇద్దరు కుమారులు తల్లి పోషణ చూసుకోవాలని ఆదేశించడంతో పాటు ఖర్చులు నిమిత్తం ప్రతి నెల 2000 రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగినది. జిల్లాలో అధికారులు తీసుకున్న చర్యలపట్ల వృద్ధులలో సంతోషం కనిపిస్తున్నది. వృద్ధులకు ఎవరైనా కొడుకులు పట్టించుకోని పక్షంలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

### మెనూ తప్పనిసరిగా పాటించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి

దుగ్గొండి,సెప్టెంబర్ 21(మేజర్ న్యూస్ ): విద్యార్థుల పట్ల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శారద దేవి హెచ్చరించారు. ఆదివారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, దుగ్గొండి వసతి గృహాన్ని, గిర్ని బావిలోని మహాత్మ మహాత్మ





జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో కలెక్టర్ అసహనాన్ని వ్యక్తం చేశారు. భోజనశాలలను, స్టోర్ రూములను మెనూ, తరగతి గదులను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో, సిబ్బంది సకాలంలో హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజన వివరాలను పలువురు విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు చెప్పిన సమాధానాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాల నాణ్యత పట్ల ఆహార నాణ్యత తనకి అధికారులతో తనిఖీ చేయించాలని స్థానిక తహసిల్దార్ రవిచంద్రారెడ్డికి ఎంపీడీవో అరుంధతిలను ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా స్థానిక వార్డన్లు ఇన్చార్జి ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరై తమ కర్తవ్యాన్ని నిర్వహించి విద్యార్థులు ఉన్నత విధంగా ఎదిగేందుకు కృషి చేయాలి అన్నారు.





# పేద విద్యార్థులకి లీడ్ లైబ్రరీ బాసట

**సేవా కార్యక్రమాలలో ఆదర్శ లా కళాశాల**

**విద్యార్థుల భాగస్వామ్యం**

**మంగళవారిపేట ప్రభుత్వ పాఠశాల**

**విద్యార్థులకు లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో షూస్ పంపిణి , లైబ్రరీ ఏర్పాటు**

**మనుబోతులగడ్డ పాఠశాల్లో గతంలో లైబ్రరీ ఏర్పాటు**




ఖానాపూరం సెప్టెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్ : కాసుల రవి కుమార్ దంపతులు లీడ్ లైబ్రరీ ఆద్వర్యంలో పుస్తకాలు, రాక్స్, షూస్ అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకి బాసటగా నిలుస్తున్నారు. వివిధ సంఘాల , సామాజిక సేవా తత్పరుల సహకారంతో విద్యార్థులకి అవసరమగు సదుపాయాలను కల్పిస్తున్నారు. ఇదే క్రమంలో మండలంలోని మంగళవారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఆదర్శ న్యాయ కళాశాల విద్యార్థులు షూస్ ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వసుధ, లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ తో పాటు న్యాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అర్జున్, అనూష, శృతి, సాయికిరణ్, శ్రీకర్, పవన్, శోభారాణి, వహీద్, బాలకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో ఉత్తమ ప్రతిభ చూపించాలన్నారు.బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో చక్కని భవిష్యత్తును నిర్మించుకోవడానికి చిన్నతనం నుంచే కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా 20,000 రూపాయల తో షూస్ ని అందించిన దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.లీడ్ లైబ్రరీ నిర్వాహకులు కాసుల రవికుమార్ శోభారాణి దంపతులు గత సంవత్సరం జడ్పీహెచ్ఎస్ మనుబోతుల గడ్డ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. 20 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కడివెండి సుదర్శనం తెలుగు పండిట్ రెండు సంవత్సరాలు చక్కగా నిర్వహించినట్లు తెలిపారు. ఆయన పదోన్నతి పొంది బదిలీపై జడ్పీహెచ్ఎస్ మంగళ వారి పేటకు వచ్చిన నేపథ్యంలో ఆయన అభ్యర్థన మేరకు 14వేల విలువచేసే 130 పుస్తకాలు బహుకరించి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు రమేష్,రాజు, శ్రీను, సుదర్శనం,దేశ్య, లక్ష్మి,కమల తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి చెందిన దేశంగా బిజెపితోనే సాధ్యమవుతుంది

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి**

ఆత్మకూరు సెప్టెంబరు 22, (సూర్య న్యూస్): భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా బిజెపి తోనే సాధ్యమవుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని పెంచికలపేట గ్రామంలో ఆదివారం ఇంటింటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యం తో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీలో చేరేందుకు యువకులు చాలా మంది ఉత్సాహంగా ఉన్నారని, మండలంలోని అన్ని గ్రామాలలో యువకుల దగ్గరికి పోయి హిందూ ధర్మ రక్షణ కోసం కంకణం కట్టుకున్న బీజేపీకి సపోర్ట్ గా ఉండాలని కోరారు. కులాలకు మతాలకు అతీతంగా అందరూ బిజెపి సభ్యత్వం తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మండల సభ్యత్వ ప్రముఖ్ ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఓబిసి హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి బూత్ అధ్యక్షులు ఇలాసరపు రత్నాకర్ బొల్లికొండ వెంకటేశ్వర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలి

**రేషన లైజేషన్ జి.ఓ.25 నిబంధనలను మార్చాలి**

**టిపిటిఎఫ్ డిమాండ్**

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్); ఆశాస్త్రీయమైన ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఉమాపతి భవన్ లో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి లక్ష్మయ్య అధ్యక్షత వహించగా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలని, హేతుబద్ధీకరణ జి.ఓ.25 నిబంధనలను మార్చాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక స్థాయిలో ప్రతి తరగతికి ఒక గది, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలలు అభివృద్ధిపరిచి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉందన్నారు. అశాస్త్రీయమైన ఆర్ సి 1267 ద్వారా జి.ఓ. 25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో 11 నుండి 60 మంది విద్యార్థులకు ఇద్దరు, 90 వరకు ముగ్గురే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైనదని అన్నారు. ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యుల బదిలీలలో పాఠశాల విద్యా శాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయకుండా కొత్త రాగం ఎత్తి జి ఓ 25 అమలు చేయాలనడం ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు బి లక్ష్మయ్య మాట్లాడుతూఉపాధ్యాయులను భోదనేతర , కార్యాలయ పనుల నుండి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక ఒకవైపు పాఠశాలల్లో ప్రమాణాలుపడిపోతున్నాయని గగ్గోలు పెట్టే ప్రభుత్వం మరోవైపు పాఠశాలలో పనిచేయాల్సిన ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో అక్రమ డిప్యూటేషన్ల మీద పనిచేస్తున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పదమన్నారు. అక్రమ డిప్యూటేషన్ల మీద పనిచేసే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ రాజు మాట్లాడుతూ డియస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో ఉపా. ద్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వటాన్ని బట్టి నియామకాలు ఇప్పట్లో చేసే ఉద్దేశ్యం లేదా అనే అనుమానం వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాలు వెంటనే చేపట్టాలని బదిలీ అయి రిలీవ్ కానీఎస్.జి.టిఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి మాట్లాడుతూ ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న మెడికల్ ఇంబర్స్మెంట్, జిల్లా ప్రావిడెంట్ ఫండ్, టి ఎస్ జి ఎల్ ఐ, సరెండర్ లీవు బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఎ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వై వజ్రయ్య, సిహెచ్ సత్యనారాయణ రెడ్డి, యు శ్రీహరి, కే.శ్రీరామ్, బానోత్ వెంకన్న , కే.సునంద, దూడల రమేష్ , యం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






# లాభాల వాటా పై ఆరోపణలు చేయడం సమంజసం కాదు

**ఏఐటీయూసీ గుర్తింపు సంఘం చొరవ వల్లనే లాభాల వాట**

**ప్రజాస్వామ్య బద్ధంగా లాభాల వాటా**

**అక్టోబర్ 6, 7 న కార్మికుల ఖాతాల్లోకి**

**త్వరలో దీపావళి బోనస్ పై ప్రత్యేక సమావేశం**

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: సింగరేణి కార్మికులకు ఇచ్చే లాభాల వాటపై రాజకీయ ఉనికి కోసమే ఇతర సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయని, ఇది ఇది సరైన పద్ధతి కాదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర సంఘ నాయకులు వారి ఉనికి కోసం ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.కాని వాస్తవ విషయాలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. 11 సంవత్సరాల తర్వాత సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా ప్రజాస్వామ్య బద్ధంగా సింగరేణి చైర్మన్, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో లాభాలవాటకు సంబంధించిన ప్రకటన చేయడం జరిగిందని అన్నారు. గతంలో టీబీజీకేఎస్ ఉన్నప్పుడు ఇష్టం వచ్చినట్టు రాజకీయ జోక్యంతో కార్మిక సంఘాల పిలుపు లేకుండానే ప్రకటన చేసేవారని గుర్తు చేశారు. కార్మికులకు మెరుగైన లాభాల వాటా గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ చొరవ వల్లనే సాధ్యమైందని స్వయంగా ఉపముఖ్యమంత్రి బట్టి చెప్పడం జరిగిందని అన్నారు. అక్టోబర్ 6, 7 తేదిల్లో లాభాల వాటాకు సంబంధించిన 33 శాతం కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని వివరించారు. గతంలో వరదలు వస్తే కార్మికుల ఒక్కరోజు జీతం నుండి విరాళాలు అందజేశారని, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం చొరవతో కార్మికుల ఖాతాల నుండి కాకుండా సంస్థ డబ్బుల నుండి వరద బాధితుల విరాళాలు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎప్పుడు లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు సైతం లాభాల బాట ఇచ్చే విధంగా ఏఐటీయూసీ కృషి ఫలితమేనని తెలిపారు. త్వరలోనే దీపావళి బోనస్ పై సింగరేణి వ్యాప్తంగా సెంట్రల్ మీటింగ్ జరుగుతుందని అందులో దీపావళి బోనస్ పై ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలిపారు. త్వరలోనే స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించడం జరుగుతుందని అందులో మారు పేరు మార్పులపై వన్ టైం సెటిల్మెంట్ విషయంపై అట్లాగే కార్మిక సమస్యలపై స్ట్రక్చర్ మీటింగ్ లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. లాభాల వాటా సాధించడం కార్మిక విజయంగా భావిస్తున్నామని రాబోయే రోజుల్లో ఏఐటీయూసీకి కార్మికులంతా మద్దతు తెలపాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు జి. శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, రామచందర్, నూకల చంద్రమౌళి, తాళ్ల పోశం, మల్లికార్జున్, కరీముల్లా, తిరుపతి, రమేష్, గణేష్, హైమదు, దేవా, శంకర్, గోపి, నవీన్, శ్రీనివాస్, కుమార్, కాపు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# యతిరాజరావు పార్క్‌లో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

తొర్రూరు సెప్టెంబర్ 22 నేటి వాస్తవాలు( ప్రతినిధి): తొర్రూరు యతిరాజా రావు పార్క్ లో ఆదివారం ఉదయం 8 గంటల కు తొర్రూరు డివిజన్ పరిధి లోని పోలిస్ క్రికెట్ టీం ప్రెస్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా క్రికెట్ టీం మధ్య హోరా హోరా మ్యాచ్ జరిగినది.ఆట ప్రారంభం లో తొర్రూరు సి ఐ జగదీష్ యస్ ఐ ఉపేందర్ దంటాలపల్లి యస్ ఐ రాజు పేద వంగర యస్ ఐ సాయికిరణ్ ప్రెస్ టీం విలేకర్ల ను పరిచయ కార్యక్రమం అనంతరం క్రికెట్ మ్యాచ్ జరగ గా విజేత గ పోలీస్ టీం గెలుపొందింది.గెలిచిన టీం అతిథి గా





వచ్చిన కంటాయ పాలెం క్రికెట్ టీం తో జరిగిన మ్యాచ్ లో పోలీస్ టీం వారు గెలుపొందారు. మూడు మ్యాచ్ ల లో తొర్రూరు సి ఐ జగదీష్ యస్ ఐ ఉపేందర్ పెదవంగర యస్ ఐ సాయి కిరణ్ మంచి ఆట ను ఆడి టీం గెలుపు కు కృషి చేసారు.ప్రెస్ టీం తరుపున ఈ టివి ఆర్ టివి ఏ వి న్యూస్ క్యూ న్యూస్ ప్రైమ్ 9 రిపోర్టర్ లు మంచి ప్రదర్శన క్రీడా పోరాట పటిమ ను కనబరిచారు. కంటాయపాలెం టీం టీం కూడా పోరాడి పోలిస్ టీం వారి టీం తో ఢీ కొన లేక పోయినది .చివర లో సి.ఐ జగదీష్ మాట్లాడు తూ ఇలాంటి మ్యాచ్ లు మును ముందు కూడా నిర్వ ఇస్తా మన్నారు.

# శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఎముకల వైద్య శిబిరం

పరకాల, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: శ్రీరామ్ ఫౌండేషన్ వీణ మేడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం దామెర మండల కేంద్రం లో ఉచిత ఎము కల వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వ హించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫౌండేషన్ చైర్మన్ గురిజాల





శ్రీరామ్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ అశోక్, డాక్టర్ రాజేష్, డాక్టర్ సంతోష్, డాక్టర్ మానస, వేల్పుల రాజ్ కుమార్, హాస్పిటల్ మేనేజర్ శివ, పిఆర్ఓ రామనాథం, రాకేష్, హాస్పిటల్స్ సిబ్బంది, ప్రజలు పాల్గన్నారు.



## ఉద్యమకారుల ఫోరం 6వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి

**వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు**



చెన్నారావుపేట సెప్టెంబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 6 వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు అన్నారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న తెలంగాణ ఉద్యమకారుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి అధ్యక్షతన జరుగు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సి కోదండరాం, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, వరంగల్ జిల్లా మీడియా ఇంచార్జి నర్మెట యాదగిరి,చెన్నా రావుపేట మండల అధ్యక్షుడు ఉప్పు నూతల లింగమూర్తి, నెక్కొండ మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి, ఖానాపూర్ మండల అధ్యక్షులు రజిని కాంత్, నల్లబెల్లి మండల అధ్యక్షులు సాంబరావు, నర్సంపేట మండల అధ్యక్షులు మురళి, పట్టణ అధ్యక్షులు బండి కొమురయ్య, దుగ్గొండి మండల అధ్యక్షులు సదా నందం, నర్సంపేట నియోజ కవర్గ నాయకులు, మండల, గ్రామ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.